నవాబుపేట,మార్చి 6: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ వసతి గృహంలో విద్యార్థినిలపై ఎలుకలు దాడిన చేసిన ఘటనకు సంబంధించి స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య గురువారం అక్కడి పరిస్థితులను ఎస్వో శ్రీలతను అడిగి తెలుసుకున్నారు. గురువారం ఉదయం పాఠశాల ఆవరణలోని పరిస్థితులను విద్యార్థినిలు ఉండే గదులను, వంటచేసే గదులను బయటి వాతావరణ పరిస్థితులను పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ శివరాత్రి పర్వదినం సందర్భంగా విద్యార్థినుల తల్లిదండ్రులు తీసుకువచ్చిన తిను బండరాల వల్లనే ఎలుకలు వచ్చి పక్కనే నిద్రిస్తున్న విద్యార్థినులను కరువడం జరిగిందని వారికి వెంటనే ఎస్వో శ్రీలత కూడా వైద్యుడిని పిలిపించి వైద్యం చేయించారని తెలిపారు. విద్యార్థినిల ఆరోగ్యం బాగానే ఉందని ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఇక ముందు ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని ఎస్వోకు సూచించారు.

సజావుగా ఇంటర్ పరీక్షలు

పరిగిలోని ఓ పరీక్షా కేంద్రం లోపలికి వెళ్తున్న విద్యార్థులు

తాండూరు, మార్చి 6: ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు గురువారం ప్రశాంత వాతవరణంలో ప్రారంభమయ్యాయి. ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా జరిగాయి. తాండూరులో ఏర్పాటు చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని రెండు కేంద్రాలు, సింధూ బాలికల జూనియర్ కళాశాల, సిద్ధార్థ జూనియర్ కళాశాల, భాష్యం జూనియర్ కళాశాల, సోషల్ వెల్ఫేర్, మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన 7 పరీక్షా కేంద్రాల్లో రెండో సంవత్సరం ఫస్ట్ లాంగ్వేజ్ జనరల్ 1554 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 13 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరు కావడంతో 1541 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు కస్టోడియన్ కృష్ణయ్య, కిష్టప్ప తెలిపారు. అదే విధంగా ఒకేషనల్‌కు చెందిన 530 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా ఐదుగురు గైర్హాజరు కావడంతో 525 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు తెలిపారు. పరీక్ష సెంటర్ దగ్గర 144 సెక్షన్ విధించడంతో పాటు పోలీస్ అధికారులు, స్పెషల్ స్క్వాడ్ బృందాలు పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. తాండూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేం ద్రంలో పాము కలకలం రేపింది. ఇంటర్ సెకండియర్ విద్యార్థులు ఏ బ్లాక్ 3వ రూంలోకి పరీక్ష రాసేందుకు వెళ్లగా గదిలో పాము కనిపించడంతో భయాందోళనకు గురైన విద్యార్థులు కేకలు వేస్తు బయటకి వచ్చారు. అక్కడే ఉన్న సిబ్బంది కర్రతో పామును కొట్టి చంపారు. దీంతో విద్యార్థులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే ప్రభుత్వ కళాశాల పాములకు నిలయంగా మారుటకు కారణం ఏమిటీ..? విద్యార్థులకు జరగరాని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులు..? అని విద్యార్థి సంఘాల నేతలు, తల్లిదండ్రులు ప్రశ్నించారు. కళాశాలలో ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా కళాశాల పరిసరాలను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని విద్యార్థులు కోరారు.

పరిగి: ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పరిగి పట్టణంలో ఏర్పాటు చేసిన అయిదు పరీక్షా కేంద్రాలలో మొత్తం 1203 మంది విద్యార్థులకుగాను 1162 మంది పరీక్షకు హాజరయ్యారు. విజ్ఞాన్ జూనియర్ కళాశాల కేంద్రంలో 251 మందికిగాను 248 మంది హాజరవగా ముగ్గురు గైర్హాజరయ్యారు. గ్లోబల్ జూనియర్ కళాశాల కేంద్రంలో 215 మందికిగాను 205 మంది హాజరవగా 10 మంది గైర్హాజరయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రంలో 273 మందికిగాను 254 మంది హాజరవగా 19 మంది గైర్హాజరయ్యారు. పల్లవి జూనియర్ కళాశాల కేంద్రంలో 236 మందికిగాను 232 మంది హాజరవగా నలుగురు గైర్హాజరయ్యారు. సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల కేంద్రంలో 228 మందికిగాను 223 మంది పరీక్షకు హాజరవగా ఐదుగురు గైర్హాజరయ్యారు.

కులకచర్ల : కులకచర్ల మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వర జూనియర్ కళాశాలలో 183మంది విద్యార్థులకు గాను ఒకరు గైర్హాజరయ్యారు. వివేకానంద జూనియర్ కళాశాలలో 180మంది విద్యార్థులకు గాను 10మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయని ప్రిన్సిపాల్‌లు తెలిపారు.

ఉపాధి పనులు పరిశీలించిన ఎంపీడీవో



పరిగి, మార్చి 6: పరిగి మండలం సాలిప్పలబాటతండాలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద చేపడుతున్న భూమి చదును చేసే పనులను గురువారం ఎంపీడీవో ఎం.ఎ.కరీం పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి, పనులు ప్రతిఒక్క కూలీకి కల్పించాలని టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్‌లకు సూచించారు. గురువారం 66 మంది కూలీలు పనికి హాజరవగా, కూలీల సంఖ్య పెరిగేలా చూడాలన్నారు. రోజు కూలీ రూ.300 వచ్చేలా కొలతల ప్రకారం పని చేయాలని ఎంపీడీవో చెప్పారు. జాబ్‌కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి పని కల్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ ప్రభాకర్‌గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.



తాండూరు, మార్చి 6: తాండూరు నియోజకవర్గంలో గురువారం జరిగిన వివాహం, గృహప్రవేశం తదితర శుభకార్యాల్లో మాజీ ఎమ్మెల్యే పంజుగుల రోహిత్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతలు విఠల్‌రెడ్డి, శుభప్రద్‌పటేల్, రవీందర్‌రెడ్డి, నర్సిరెడ్డి, శ్రీనివాస్‌చారి, నరేందర్‌గౌడ్, రాంలింగారెడ్డి పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

ఎక్సైజ్ మహిళా ట్రెయినీ కానిస్టేబుళ్లకు శిక్షణ

సిటీ బ్యూరో, మార్చి 6, (నమస్తే తెలంగాణ): మహిళలు ఉద్యోగాలు చేస్తున్న తరుణంలో ఆత్మ స్థైర్యంతో ముందుకు సాగాలని టీఐసీసీసీ డైరెక్టర్ పరిమళ అన నూతన్ సూచించారు. ఎక్సైజ్ ట్రెయినింగ్ అకాడమీలో కానిస్టేబుళ్లుగా శిక్షణ పొందుతున్న 129 మహిళా కానిస్టేబుళ్లు గురువారం తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండెంట్ కంట్రోల్ సెంటర్‌లో శిక్షణ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆవిడ మాట్లాడుతూ..ఉద్యోగంలోని ఆలసట ఇంటివారిపై, ఇంట్లోని వ్యక్తిగత విమర్శలు ఉద్యోగంలో ప్రదర్శించ కూడదన్నారు. సీనియర్ ఉద్యోగలకు గౌరవమిస్తూ, భవిష్యత్తులో వచ్చే జూనియర్ల ముందు హుందాగా వ్యవహరించాలని సూచించారు. పోలీస్ కమాండెంట్ కంట్రోల్ రూమ్‌లో ట్రాఫిక్ నియంత్రణ, షీ టీమ్స్ పనితీరు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, నేరాల పరిశోధనలపై శిక్షణనిచ్చారు. కార్యక్రమంలో ఎస్పీ టెక్నికల్ కె. పుష్ప, టెక్నికల్ అడిషనల్ ఎస్పీ రవీందర్‌రెడ్డి డీ ఎస్పీ ఐటీ అండ్ సి సత్యనారాయణతో పాటు ఎక్సైజ్ అకాడమీ జా యింట్ డైరెక్టర్ శశిధర్‌రెడ్డి, రాము పాల్గొన్నారు

ఆరుగురు ఇన్‌స్పెక్టర్ల బదిలీ

సిటీబ్యూరో, మార్చ్6(నమస్తే తెలంగాణ): హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఆరుగురు ఎస్‌హెచ్‌ఓలను బదిలీ చేస్తూ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. మహిళా దినోత్సవం సందర్భంగా నలుగురు మహిళా ఇన్‌స్పెక్టర్లను స్టేషన్‌హౌస్ ఆఫీసర్లుగా బదిలీ చేసి వారికి ఉత్తర్వులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తల్లోజు జ్యోత్స్నను కాచిగూడకు, కాగిత చంద్రకుమార్‌ను మెయిన్ పీసీఆర్‌కు, దోమల దిబోరను సెంట్రల్ జోన్ మహిళా పోలీస్ స్టేషన్‌కు, బూర చిట్టిని సెక్రటేరియట్ పోలీస్ స్టేషన్‌కు, ముత్తినేని సత్యనారాయణను నల్లకుంట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు, వెంటలక్ష్మిని నాంపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు గురువారం బదిలీ చేశారు.పురుషులతో సమానంగా మహిళలు కూడా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, మహిళా అధికారులు కూడా స్టేషన్‌హౌస్ ఆఫీసర్లుగా రాణించాలని కావాలని కోరారు.

త్వరలో లోఓల్టేజీ సమస్య పరిష్కారం

ధారూరు, మార్చి 6: లోఓల్టేజీ సమస్య త్వరలోనే పరిష్కారం అవుతుందని ధారూరు మండల విద్యుత్ ఏఈ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. గురువారం మండల పరిధిలోని ధారూరు స్టేషన్, ధారూరు గ్రామాల్లో లోఓల్టేజి సమస్య, వైర్లు లూజ్ అయినందున ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన అధికారులు త్వరలో సమస్యలు పరిష్కారిస్తామని తెలిపినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యుత్ ఏఈ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ధారూరు స్టేషన్ గ్రామంలో సప్లయిపైన ఓవర్ లోడ్ ఉన్నందున సమస్య ఏర్పడిందని, విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో అదనపు ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేశారని, పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ధారూరు మండల కేంద్రంలో రెండు చోట్ల లోఓల్టేజ్ సమస్య ఉందని ఈ సమస్య త్వరలో పరిష్కారం అవుతుందన్నారు.చాలా చోట్ల లూజ్ లైన్స్ గుర్తించి ఇంటర్మీడియట్ పోల్స్ వర్క్ కూడా చేయడం జరిగిందన్నారు. మండల పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ సమస్యలు లోఓల్టేజ్, లూజ్ లైన్ ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.జీపీఎస్ ఫోటోస్ తీసుకోని కార్యాలయంలో ఇవ్వాలన్నారు.

హెల్త్ అసిస్టెంట్‌కు గౌరవ డాక్టరేట్ పట్టా



కులకచర్ల, మార్చి 6 : చౌడాపూర్ మండలం నవాబ్‌పేట్ పీహెచ్‌సీ పరిధిలో హెల్త్‌అసిస్టెంట్‌గా పనిచేస్తున్న శరభలింగం డాక్టరేట్ పట్టాను పొందారు. సామాజిక, సాంస్కృతిక, ఆరోగ్య వైద్య సేవలను అందిస్తూ జిల్లా స్థాయిలో పలు అవార్డులు పొందిన శరభలింగంకు ప్రపంచ సాంస్కృతిక, పర్యావరణ పరిరక్షణ కమిషన్,ఢిల్లీవారు గౌరవ డాక్టరేట్ అవార్డును ప్రదానం చేశారు. కరోనా కాలంలో ప్రజలను చైతన్యం చేయడం, యువజన సంఘాల అధ్యక్ష హోదాలో యువతలో చైతన్యం కల్పించడం సమాజంలో మూఢనమ్మకాలను తొలగించేందుకు అవగాహన కల్పించడం వీటన్నిటినీ పరిగణలోకి తీసుకొని అవార్డును అందజేశారని హెల్త్‌అసిస్టెంట్ శరభలింగం తెలిపారు. డాక్టరేట్ అవార్డు తన బాధ్యతను మరింతగా పెంచిందని, అందుకు సహకరించిన అధికారులతో పాటు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు

'రాజేంద్రనగర్'లో గస్తీకి స్వస్తి..

జోన్‌లో పెద్దగా కనిపించని పోలీసు గస్తీ.. యథేచ్ఛగా రెచ్చిపోతున్న నేరస్తులు

సిటీబ్యూరో, మార్చి 6 (నమస్తే తెలంగాణ): సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని రాజేంద్రనగర్ జోన్ పరిధిలో పోలీసు గస్తీకి సుస్తీ పట్టుకుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో నేరస్తులు రెచ్చిపోతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. దోపిడీ దొంగలు తమ పని తాము కానిస్తుండగా స్నాచర్లు, రౌడీలు, అల్లరి మూకలు ఇలా ఎవరి పని వారు సాఫీగా చేసుకుపోతున్నార ప్రజలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఈనెల 2, తెల్లవారుజామున మైలార్‌దేవ్‌పల్లి ఠాణా పరిధిలో ప్రధాన రహదారిపై ఉన్న ఎస్‌బీఐ ఏటీఎంను దోచుకునేందుకు దోపిడీ దొంగలు యత్నించిన విషయం తెలిసిందే. అయితే ఏటీఎంలో నుండి డబ్బులు రాకపోవడంతో ఆ యంత్రాన్ని తగులబెట్టారు. తెల్లవారుజామున 3-4గంట మధ్య జరిగిన ఈ ఘటనలో దుండగులు ఏటీఎం సెంటర్‌లో యధేచ్ఛగా దోపిడీ కోసం కనీసం అరగంటకు పైగా సమయం కేటాయించారంటే స్థానికంగా ఉన్న భద్రత ఏపాటిదో అర్థం చేసుకోవచ్చు. అంతే కాకుండా దుండగులు ఏటీఎం యంత్రానికి పుప్పు పెట్టినా ఉదయం వరకు విషయం ఎవరికీ తెలియదు. రాత్రి లేదా తెల్లవారుజాము సమయంలో పోలీసు గస్తీ తిరిగి ఉంటే ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవని స్థానిక ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

కనిపించని పాట్రోలింగ్:

రాజేంద్రనగర్ జోన్ పరిధిలో పోలీసు పాట్రోలింగ్ వాహనాలు గస్తీ తిరగడం పెద్దగా కనిపించడం లేదంటున్నారు స్థానిక ప్రజలు. సరైన గస్తీ లేకపోవడంతో జోన్ పరిధిలోని పలు ఠాణాల పరిధిలో ప్రజల భద్రత ప్రశ్నార్థకంగా మారుతుందని ప్రజలు వాపోతున్నారు. 1068చ.కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న రాజేంద్రనగర్ జోన్ ఇటీవలే కొత్తగా ఏర్పాటైంది. గతంలో శంషాబాద్ జోన్ పరిధిలో ఉన్న ఈ ప్రాంతాన్ని పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నేర నియంత్రణ, ప్రజలకు మరింత భద్రత కల్పించాలనే ఉద్దేశ్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వం పోలీసు పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఈ జోన్‌ను ఏర్పాటు చేసింది. అంతే కాకుండా ఈ జోన్ పరిధిలోని కొత్తగా నార్సింగి ఏసిపి డివిజన్‌తో పాటు అత్తాపూర్, మొకిల్ల ఠాణాలను సైతం కొత్తగా ఏర్పాటు చేసింది. రాజేంద్రనగర్ జోన్‌లో చేవెళ్ల, నార్సింగి, రాజేంద్రనగర్ ఏసీపీ డివిజన్‌లు ఉండగా మొత్తం 9పోలీసు స్టేషన్‌లు ఉన్నాయి. 70నుంచి 80శాతం భూ తగాదాలకు సంబంధించిన కేసులు ఉండే ఈ జోన్ పరిధిలో హత్యలు, ప్రతికార దాడులు, ఆస్థి తగాదాలు, దోపిడీ దొంగతనాలు, దారి దోపిడీలు, డ్రగ్స్ తదితర కేసులు కూడా అధికంగానే ఉండడంతో గత ప్రభుత్వం ఈ జోన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టింది. నిరంతరం పోలీసు నిఘా ఉండేలా సీసీ కెమెరాలతో పాటు 24గంటల పాటు పోలీసు గస్తీ తిరిగేలా చర్యలు చేపట్టింది. ఎక్కడైన ఘటన జరిగిన 10నిమిషాల్లోనే సంఘటనా స్థలానికి చేరుకునేలా పోలీసింగ్‌ను ఏర్పాటు చేసింది. కాని గత కొంత కాలంగా ఈ జోన్ పరిధిలో పోలీసు గస్తీ పెద్దగా కనిపించడం లేదంటున్నారు జనాలు. కనీసం రాత్రి సమయంలోనైనా పోలీసు గస్తీ తిరిగితే ఈ దారిదోపిడీలు, దొంగతనాలే కాకుండా ఇతర అసాంఘీక కార్యకలాపాలు, రౌడీల దౌర్జన్యాలు వంటి వాటికి చెక్‌పడుతుందని ప్రజలు భావిస్తున్నారు.

రౌండ్స్ మరిచిన అధికారులు:

పోలీసు గస్తీలో భాగంగా గతంలో ఎస్‌హెచ్‌ఓ స్థాయి నుంచి ఏసీపీ స్థాయి, కొన్ని సందర్భాల్లో డీసీపీ స్థాయి అధికారులు సైతం సంబంధిత ప్రాంతాల్లో రౌండ్స్ తిరిగేవారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో సాధారణ గస్తీతో సంబంధం లేకుండా అధికారులు ప్రత్యేకంగా రౌండ్స్ తిరుగుతూ శాంతిభద్రతలను పర్యవేక్షించేవారు. ప్రస్తుతం ఈ జోన్ పరిధిలో ఆ పరిస్థితులు పెద్దగా కనిపించడం లేదు. చాలా మంది అధికారులు తమ కార్యాలయాలను వదిలి ఏరియాల్లోకి వెళ్లడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొంత మంది అధికారులు భూ తగాదాలకే అధిక ప్రాధాన్యం ఇస్తూ కార్యాలయాలకే పరిమితమవుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారుల మీటింగ్‌లు, బందోబస్తు చర్యలు వంటి సందర్భాలు, ఏవైన తీవ్రమైన ఘటనలు జరిగినప్పుడు తప్ప బయటకు రావడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

రికవరీ ఓకే కాని....

రాజేంద్రనగర్ జోన్ పరిధిలో జరుగుతున్న దోపిడీ, దొంగతనాల్లో పోలీసులు కేసులను చేధించడంతో పాటు చోరీకి గురైన సొత్తును రికవరీ చేయడంలో పోలీసులు సఫలీకృతమవుతున్నారు. అయితే పోలీసు గస్తీ, నిఘా పెంచడం వల్ల ఈ నేరాలు జరగకుండా అడ్డుకోవచ్చు. అంతే కాకుండా తరచూ జరుగుతున్న నేరాళతో పోలీసులు వాటిని చేధించేందుకే పరిమితం కావాల్సివస్తోంది.

జోన్ పరిధిలో 30వాహనాలతో గస్తీ

చింతమనేని శ్రీనివాస్, డీసీపీ, రాజేంద్రనగర్

రాజేంద్రనగర్ జోన్ పరిధిలో మొత్తం 30పాట్రోలింగ్ వాహనాలు ఉన్నాయి. వీటితో పాటు 34బ్లూ కోట్స్ ద్విచక్రవాహనాలు అందుబాటులో ఉన్నాయి. బందోబస్తు, ఇతర అత్యవసర విధుల కారణంగా బ్యూకోట్స్ వాహనాలు గస్తీ తిరగలేకపోయినా 30పాట్రోలింగ్ జీపులు మాత్రం గస్తీ తిరుగుతాయి. పాట్రోలింగ్ విధులు నిర్వహించే వారికి బందోబస్తు విధులతో సంబంధం లేదు. పాట్రోలింగ్ వాహనాలు ప్రణాళిక ప్రకారం గస్తీ తిరగాల్సిందే. అవసరమైతే గస్తీని మరింత ముమ్మరం చేస్తాం. పాట్రోలింగ్ వాహనాలు ఎక్కడ ఉన్నాయి, ఎంతసేపు ఉన్నాయని అనే సమాచారాన్ని తెలుసుకునేందుగులు అతడిపై హెల్మెంట్లతో దాడిచేసి, అతడి ఒంటిపై ఉన్న నగలను దోచుకెళ్లారు.

డబుల్ బెడ్ రూమ్ ఇప్పిస్తామంటూ.. 200 మందికి కుచ్చుటోపి

చార్మినార్, మార్చ్ 6: డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇప్పిస్తామంటూ మోసగిస్తున్న ఓ ముఠాను టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ అదనపు డీసీపీ శ్రీనివాస రావు తెలిపిన వివరాల ప్రకారం ఛత్రినాక పోలీస్ స్టేషన్ పరిధిలో నివసించే జ్యోతి(49), సునీల్ సింగ్(43), జి.రమేశ్(43), నితిన్ కుమార్(23) మండల కార్యాలయాల్లో కుల, ఆదాయ, నివాస ధ్రువ పత్రాలను ఇప్పించే ఏజెంట్లుగా పనిచేసేవారు. ఈ క్రమంలో అనేకమందితో ఏర్పడిన పరిచయాన్ని సొమ్ముగా మార్చే క్రమంలో నిందితులు డబుల్ బెడ్ రూం ఇప్పిస్తామంటూ 200 మంది వద్ద నుంచి ఒక్కొక్కరి వద్ద 20వేల వరకు వసూలు చేశారు. రెండేళ్ల నుంచి కొనసాగుతున్ననీ వ్యవహారంలో ..ఒత్తిడి తట్టుకోలేక కొంతమంది నకిలీ అలాట్‌మెంట్ ఆర్డర్లు కూడా ఇచ్చారు. ఆ తర్వాత ఎవరికీ అందుబాటులో లేకుండా తప్పించుకుతిరుగుతున్నారు. డబ్బులు వసూలు చేసి ఇన్నాళ్లైనా వారి నుంచి ఎలాంటి స్పందనా లేకపోవడంతో పలువురు బాధితులు పోలీసులను ఆశ్రయించారు. దక్షిణ మండల టాస్క్ ఫోర్స్ పోలీసులు ఛత్రినాక పోలీసులతో కలిసి నిందితుల ఇళ్లపై దాడులు కొనసాగించారు. ప్రధాన నిందితురాలు జ్యోతి తో పాటు మరో ముగ్గురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుండి లక్ష రూపాయల నగదు తో పాటు హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల ఆర్డీఓ కార్యాలయానికి చెందిన రబ్బర్ స్టాంపులు, లాప్ టాప్ కలర్ ప్రింటర్, వివిధ ప్రాంతాల్లో డబుల్ బెడ్ రూమ్ లో మంజూరు అయినట్లు చూపించే 200 నకిలీ అలాట్మెంట్ లెటర్లు, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని టాస్క్ ఫోర్స్ అదనపు డీసీపీ శ్రీనివాసరావు తెలిపారు.ఈ సమావేశంలో సౌత్ జోన్ టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్.రాఘవేంద్ర, ఛత్రినాక పీఎస్ ఇన్స్పెక్టర్ కె.నాగేంద్రప్రసాద్ వర్మ, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

5కె రన్ సందర్భంగా రేపు ట్రాఫిక్ ఆంక్షలు

సిటీబ్యూరో, మార్చ్ 6(నమస్తే తెలంగాణ): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 8న హైదరాబాద్ కమిషరేట్ ఉమెన్ సేఫ్టీ విభాగం ఆధ్వర్యంలో పీపుల్ ప్లాజాలో 5కె రన్ నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం ఆరుగంటల నుంచి తొమ్మిది గంటల వరకు బుద్ధభవన్, నల్లగుట్ట క్రాస్‌రోడ్, నెక్లస్ రోటరీ, సెక్రటరియేట్ జంక్షన్ ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని సిటీ ట్రాఫిక్ జాయింట్ పోలీస్ కమిషనర్ జోయల్ డేవిస్ ఒక ప్రకటనలో తెలిపారు. బుద్ధభవన్, నల్లగుట్ట క్రాస్ రోడ్ వద్ద ట్యాంక్‌బండ్, మినిస్టర్ రోడ్ నుంచి వచ్చే వాహనాలను రాణిగంజ్ కర్బాల వైపు , నెక్లస్ రోటరీ, వద్ద పంజాగుట్ట, రాజ్‌భవన్ నుంచి వచ్చే ట్రాఫిక్‌ను ఐమాక్స్, మింట్‌లేన్ రోడ్ వైపు, వివి విగ్రహం వద్ద పంజాగుట్ట, రాజ్‌భవన్ నుంచి వచ్చే వాహనాలను షాదాన్, నిరంకారి వైపు మళ్లిస్తామని ఆయన పేర్కొన్నారు. తెలుగుతల్లి సెక్రబరియేట్ జంక్షన్ వద్ద అంబేద్కర్ విగ్రహం, ఇక్బాల్ మినార్ నుంచి వచ్చే వాహనాలను ఇక్బాల్ మినార్, అప్పర్ ట్యాంక్‌బండ్ రోడ్‌వైపు, సచివాలయం ఈశాన్యగేట్ వద్ద మింట్‌లేన్ వైపు డైవర్షన్ ఉంటుందని జోయస్ డేవిల్ తెలిపారు.



కులకచర్ల, మార్చి 6: కులకచర్ల గ్రామానికి చెందిన వ్యక్తి కొమ్మువిష్ణు ఇటీవల మండల కేంద్రంలోని పల్లెప్రగతి కేంద్రంలో ప్రధాన మంత్రి జీవన బీమా యోజన పాలసీ రూ.430లు చేసిన తరువాత అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో ఆయన భార్యపద్మకు రూ. రెండులక్షల చెక్కును గురువారం కులకచర్ల ఎస్‌బీఐ ఫీల్డ్‌ఆఫీసర్ మదన్‌మోహన్‌రెడ్డిఅందజేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్‌రావు, టెలీకాం అడ్వైజరీ కమిటీ సభ్యుడు ఘనాపురం వెంకటయ్యగౌడ్, దిశ అడ్వైజరీ కమిటీ సభ్యుడు జానకీరాం, బీజేపీ నాయకులు కాటన్‌పల్లి ఆంజనేయులు, గాదె మహిపాల్, బీజేపీ మండల్ల అధ్యక్షుడు గుడాల వెంకటేశ్, వెంకట్‌రాములు, అంజిలయ్య, బాలకృష్ణ, నర్సింహులు పాల్గొన్నారు.

తాండూరు రూరల్, మార్చి 6: తాండూరు డివిజన్ ఇన్‌ఛార్జీ డీఎల్‌పీవో రతన్‌సింగ్ గురువారం బాధ్య తలు చేపట్టారు. పెద్దేముల్ ఎంపీవోగా విధులు నిర్వహిస్తున్న ఆయన ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇన్‌ఛార్జీ డీఎల్‌ఈవోగా బాధ్యతలు చేపట్టారు. డీఎల్‌పీవోకు ఎంపీడీవో విశ్వప్రసాద్, కార్యాలయ సిబ్బంది అభినందిస్తూ, స్వాగతం పలికారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★Open Plot for Sale at Shadnagar, Lakshmi Garden City, Sree Durga Estates, Kamsanpally (V), Farooq Nagar, Commercial Corner (Plot No. 30), 206 Sq.yards. Price: 12,000/- per Sq.yard. Bus Depo to 5 Km. 9247775531 / 9346298485.

NT-330596

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు,
వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి
తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, వడిత్య బాల్యనాయక్ భర్య వడిత్య శారదమ్మ, నివాసం: 6-152/2, వృత్తి:గృహిణి, వయస్సు: 34సం॥, కుసుమ సముద్రం గ్రామము, కుల్కచర్ల మండలము, వికారాబాద్‌జిల్లా, తెలంగాణ వాస్తవ్యులు స్వార్జితం క్రింద సంపాదించిన ఆస్థిని తనఖా పెట్టుకొని శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, షాద్‌నగర్ బ్రాంచి వారు తనఖా పెట్టుకొని లోన్ ఇవ్వడానికి నిశ్చయించినారు. కావున ఈ యొక్క ఆస్థిపై ఎవరికైనా ఆరోపణలు గాని, అక్షేపణలు గాని ఉన్న యెడల 3 రోజుల లోగా మా బ్రాంచి నందు సంప్రదించగలరు. లేనిచో ఈ యొక్క ఆస్థిపై ఎలాంటి వివాదాలు లేనివిగా పరిగణించి మా క్లయింటు ముందుకు కొనసాగుతారు.
షెడ్యూల్ ప్రాపర్టి : వికారాబాద్ జిల్లా, కుల్కచర్ల మండలము, కుసుమ సముద్రం,చెరువుముందలి తాండ,గ్రామ పంచాయితీ పరిధిలో యుండి ఇంటినెం.1-4/3 మొత్తం విస్తీర్ణం 279.6 చదరపు గజములు కలదు.
హద్దులు : తూర్పు : వడిత్యా జాన్య నాయక్, **పడమర :** వడిత్యా కిషన్ ఇల్లు, **ఉత్తరము:** రోడ్డు, **దక్షిణము:** దానకర్ర ఖాళీ స్థలము.
బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్
ఇం.నెం. 12-24, నేహా కాలనీ